| 93. అజ్ జుహా | సూరతు ద్దుహా | 93 سُوْرَةُ الضُّحٰى مَكِّيَّةٌ |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 పొద్దెక్కుతున్నప్పటి ఎండ సాక్షిగా! | వ ద్దుహా (1) | وَالضُّحٰى ① |
| 2 కుదుటపడిన రాత్రి సాక్షిగా! | వల్ లైలి ఇజా సజా (2) | وَالَّيْلِ اِذَا سَجٰى ② |
| 3 (ఓ ముహమ్మద్ - సఅసం!) నీ ప్రభువు నిన్ను వదలిపెట్టనూ లేదు, నీతో విసిగిపోనూ లేదు. | మా వద్దఅక రబ్బుక వమా కలా (3) | مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلٰى ③ |
| 4 నిశ్చయంగా నీ కోసం చివరి కాలం తొలికాలం కన్నా మేలైనదిగా ఉంటుంది. | వలల్ ఆఖిరతు ఖైరుల్ లక మినల్ ఊలా (4) | وَلَلْاٰخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْاُوْلٰى ④ |
| 5 నీ ప్రభువు త్వరలోనే నీకు (గొప్ప బహుమానం)వొసగుతాడు. దాంతో నీవు సంతోషపడతావు. | వల సౌఫ యుత్‌త్వీక రబ్బుక ఫ తర్ద్వా (5) | وَلَسَوْفَ يُعْطِيْكَ رَبُّكَ فَتَرْضٰى ⑤ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ̣ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 6 ఏమిటి, నువ్వు అనాథగా ఉండటం చూసి, ఆయన నీకు ఆశ్రయం కల్పించ లేదా? | అ లమ్ యజిద్క యతీమన్ ఫ ఆవా (6) | اَلَمْ يَجِدْكَ يَتِيْمًا فَاٰوٰى ۞٦ |
| 7 మరి నిన్ను మార్గం తెలియని వానిగా గ్రహించి, సన్మార్గం చూప లేదా? | వ వజదక ద్వాల్లన్ ఫ హదా (7) | وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى ۞٧ |
| 8 ఇంకా – నిన్ను అభాగ్యునిగా పొంది భాగ్యవంతునిగా చేయలేదా? | వ వజదక అ̣ఇలన్ ఫ అగ్̣నా (8) | وَوَجَدَكَ عَآئِلًا فَاَغْنٰى ۞٨ |
| 9 కాబట్టి (ఓ ప్రవక్తా!) నువ్వు కూడా అనాథ పట్ల దురుసుగా ప్రవర్తించకు. | ఫ అమ్మల్ యతీమ ఫలా తక్̣హర్ (9) | فَاَمَّا الْيَتِيْمَ فَلَا تَقْهَرْ ۞٩ |
| 10 యాచించేవానిని కసిరికొట్టకు. | వ అమ్మ స్సాఇల ఫలా తన్హర్ (10) | وَاَمَّا السَّآئِلَ فَلَا تَنْهَرْ ۞١٠ |
| 11 ఇంకా నీ ప్రభువు అనుగ్రహాలను గురించి పొగుడుతూ ఉండు. | వ అమ్మా బి నిఅ̣మతి రబ్బిక ఫ హ̣ద్దిత్స్ (11) | وَاَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ۞١١ |